గ్రామాల అభివృద్ధే ధ్యేయం



మర్పల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

మర్పల్లి, ఏప్రిల్ 11: గ్రామాల అభివృద్ధే ధ్యేయమని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు కొంషెట్‌పల్లి, మొగిలిగుండ్ల, కొత్లాపూర్, సిరిపురం, బిల్కల్, మల్లికార్జునగిరి తదితర గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాంపూర్ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఇచ్చే పోషక పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మునిరొద్దీన్, ఎంపీడీవో రాజమల్లయ్య, ఎంపీవో లక్ష్మకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి, నాయకులు సురేశ్ యాదవ్, రాములు యాదవ్, నాగేశ్, సుభాష్ యాదవ్, రామేశ్వర్, ఎం సురేశ్, కలీం, ఫసీయోద్దీన్, సురేశ్ కుమార్ యాదవ్, జగదీశ్వర్ (లడ్డు) ధరం సింగ్, గోపాల్ నాయక్ ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కొడంగల్, ఏప్రిల్ 11: విద్యార్థులు ఉన్నత స్థాయిలో పురోగతిని సాధించినప్పుడే అధ్యాపకులకు సంతోషం చేకూరుతుందని ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యతో ఉన్నత శిఖరాలను అందుకొని తాము చదువుకున్న కళాశాలకు తోడ్పటును అందించాలనే విద్యార్థుల సంకల్పం అభినందనీయంగా పేర్కొన్నారు. అదేవిధంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శివానంద్‌గౌడ్, ఉపాధ్యక్షురాలిగా శ్వేత, జనరల్ సెక్రెటరీగా రమేశ్, జాయింట్ సెక్రెటరీగా నజీర్, కోశాధికారిగా మహేష్‌కుమార్, ఈసీ మెంబర్లుగా డి. నరేశ్, హనుమంతు, రాజు హరీశ్, సువర్ణ ఎన్నికయ్యారు కార్యక్రంలో వైస్ ప్రిన్సిపల్ రఫియా ఖానం, అలుమినీ కోఆర్డినేటర్ డా. శ్రీధర్‌కుమార్‌లతో పాటు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ అధికారుల తనిఖీలు

వికారాబాద్, ఏప్రిల్ 11 : వికారాబాద్ పట్టణంలో శుక్రవారం పలు హోటళ్లు, బేకరీల్లో తినుబండరాలను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఆహారం కల్తీ జరిగితే సహించేది లేదని, కల్తీ ఆహారం అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వికారాబాద్ పట్టణంలోని మై ఫ్రెండ్సు హోటల్ నుంచి రూ.1000, క్లాసిక్ ఫాస్ట్ ఫుడ్ నుండి రూ.500, పాపులర్ బేకరికీ రూ.1000, శ్రీ బాలాజి ఫుడ్ ప్రొడక్ట్స్ కు రూ.500, ఓల్డు బాతలాజీ తారాచంద్ కు రూ.500, గాయత్రి బేకరీ రూ. 2వేలు , ఓం బాలాజీ స్వీట్ హౌస్‌కు రూ.1000, డైమండ్ హోటల్ రూ. 500, మొత్తం రూ.7వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏసుదాసు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జవాన్లు శంకర్, వినోద్ కుమార్, చిన్నయ్య, రాజు, ఆశయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్యానికి పాతర

- గురుకులం, ఎస్టీ హాస్టల్ పరిసరాల్లో మురుగునీరు
- దుర్గంధంతో విద్యార్థుల ఇబ్బందులు

తుంకులగడ్డలో సాంఘిక సంక్షేమ గురుకుల ప్రహరీ పక్కన మురికినీరు ప్రవహిస్తున్న దృశ్యం

పరిగి, ఏప్రిల్ 11 : వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండాలి, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు బోధించడం వరకు బాగానే ఉన్నది. కానీ పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకులగడ్డలో గల సాంఘిక సంక్షేమ గురుకులం, ఎస్టీ హాస్టల్ పక్కన మురికికాలువలతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఎప్పుడు దుర్గంధంతో విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వందలాది మంది విద్యార్థులు ఉండే స్థలాల్లో మురికినీరు వెళ్లేందుకు ప్రత్యేకంగా కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో మురికిగుంటలలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకులగడ్డలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఉన్నది. ఈ గురుకులంలో సుమారు 600 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. వారికి ప్రత్యేకంగా స్నానాల కోసం ఆరుబయటనే ఏర్పాటు చేయడంతో స్నానాలు చేసిన తర్వాత నీరంతా గురుకులం ప్రహరీని ఆనుకొని ప్రవహిస్తుంటుంది. వంటశాల నుంచి వచ్చే నీరు సైతం మురికి కాలువ నుంచే వెళ్తుంది. వందలాది మంది విద్యార్థులు ఉన్న గురుకులం పరిసరాలు పరిశుభ్రంగా ఉండాల్సింది పోయి అపరిశుభ్రతకు నిలయంగా మారాయి. మురికినీరు వెళ్తున్న ప్రాంతంలో పందులు స్వైర విహారం చేస్తుంటాయి. ఇకపోతే ఎస్టీ హాస్టల్‌ను ఆనుకొని ఉన్న ప్రహరీపక్క నుంచి మురికినీరంతా ప్రవహిస్తుంటుంది. ఎస్టీ బాలుర హాస్టల్‌లో ఉండే విద్యార్థులు స్నానం చేయడం ద్వారా వచ్చే వృథా నీరు, వంట పాత్రలు కడిగిన తర్వాత నీరంతా ఈ కాలువ ద్వారా వెళ్తుంది. మరోవైపు హాస్టల్ పక్కనే పెద్ద మురికినీటి గుంట ఏర్పడింది. దీంతో పరిసరాల్లోనే పందులు నిత్యం ఉంటాయి. ఈ రెండు మురికికాలువల వల్ల నిత్యం దుర్గంధం వెదజల్లుతుందని విద్యార్థులు వాపోతున్నారు. ఇంత పెద్ద స్థాయిలో విద్యార్థులు ఉన్న దగ్గర కనీసం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోవడం విడ్డూరం. మురికినీటి ప్రవాహంతో అటు నుంచి వెళ్తున్న వారు దుర్గంధం భరించాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న సర్కారు కనీసం పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపకపోవడం తగదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రధాన రహదారిపై పారుతున్న మురికినీరు..

పరిగి పట్టణ శివారులో జాతీయ రహదారి నుంచి సుల్తాన్‌పూర్ వెళ్లే దగ్గర రోడ్డుపై నుంచి మురికినీరు నిత్యం ప్రవహిస్తుంటుంది. ప్రతి నిత్యం పరిగికి రాకపోకలు సాగించే వివిధ గ్రామాలు, దోమ మండల కేంద్రం వారు ఇదే రహదారి నుంచి వెళ్తుంటారు. వాహనాలు వచ్చి పోయే సమయంలో మురికినీరంతా చిట్లుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ రోడ్డు పై నుంచి మురికినీరు ప్రవహిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. సుల్తాన్‌పూర్‌కు వెళ్లే రహదారి దగ్గర కల్వర్టు నిర్మాణం చేపడితే ఈ మురికినీటి ప్రవాహమంతా అందులో నుంచి వెళ్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఎస్టీ హాస్టల్ పక్క నుంచి ప్రవహిస్తున్న మురికినీరు

వికారాబాద్, ఏప్రిల్ 11 : మర్పల్లి మండలంలో శుక్రవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వివిధ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా కోట్‌పల్లి, మర్పల్లి, బంట్వారం మండలాలకు రోడ్డు వెడల్పు పనులకు రూ. 42కోట్లతో ప్రారంభించారు. కాగా ఈ శిలాఫలకంపై 05-08-2024 అని రాసి ఉంది. అప్పటి శిలాఫలకాన్ని ఇప్పుడు ప్రారంభించారా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని వారు తప్పుబడుతన్నారు.

పేదల ఆకాంక్షలు నెరవేర్చడమే యాత్ర లక్ష్యం

పరిగిలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, ఏప్రిల్ 11: పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ముఖ్య ఉద్దేశమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా శుక్రవారం పరిగి పట్టణంలోని 2, 3, 11 వార్డులలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఈ యాత్ర అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి క్రిష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్, నాయకులు లాల్‌కృష్ణప్రసాద్, పాలాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధి పై అప్రమత్తంగా ఉండాలి



కులకచర్ల, ఏప్రిల్ 11 : టీబీ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీబీ హెల్త్ విజిటర్ రాజు అన్నారు. శుక్రవారం కులకచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కులకచర్ల సబ్‌సెంటర్‌లో టీబీ వ్యాధిపై అవగాహణ కల్పించారు. కులకచర్ల ఇన్‌చార్జి వైద్యులు డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 30 మంది నుంచి శాంపిల్స్‌ను తీసుకున్నారు. యాక్టీవ్ కేసులు, పెండింగ్ కేసుల గురించి ఈ క్యాంపును నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జంగమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి మెహరున్నీసా బేగం

పరిగి, ఏప్రిల్ 11: గర్భిణులు, కిశోరా బాలికలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ పరిగి ప్రాజెక్టు అధికారిణి మెహరున్నీసా బేగం పేర్కొన్నారు. శుక్రవారం పరిగిలోని ఇంద్రానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ చక్కటి పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలని చెప్పారు. పోషక విలువలు లోపిస్తే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, అందువల్ల ప్రతి రోజు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవా ల్సిందిగా ఆమె సూచించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తదితరాలు తీసుకోవాలని అన్నారు. ఏఏ పదార్థాలలో చక్కటి పోషక విలువలు ఉంటాయో వివరించారు. వివిధ రకాల పోషకాలతో కూడిన పదార్థాల తయారీ ప్రదర్శనను ఆమె వీక్షించారు. ఈ కార్యక్ర మంలో సూపర్‌వైజర్ నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్తలు పరిమళ, సక్కుబాయి, స్వరూప పాల్గొన్నారు.

మహవీర్ వైద్యుల తీరుపై బాధితుల ఆగ్రహం

జ్వరమని వెళితే టీబీ మందులు ఇచ్చారని ఆరోపణ

వికారాబాద్, ఏప్రిల్ 11: చిన్న జ్వరం వచ్చిందని దవాఖానకు పోతే.. పరీక్షలు చేయకుండానే వైద్యులు టీబీ చికిత్సలు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కావలి అంజయ్య అనే వృద్ధుడికి జ్వరం వచ్చింది.కుటుంబ సభ్యులు వికారాబాద్‌లోని మహవీర్ జనరల్ దవాఖానకు ఫిబ్రవరి 24న తీసుకొచ్చారు. జ్వరానికి చికిత్సలు చేయకుండా.. టీబీ ఉన్నట్లు అనిపించిందని పరీక్షలు చేయకుండానే చికిత్సలు ప్రారంభించారని బాధితులు తెలిపారు. మార్చి 3 వరకు టీబీ మాత్రలు, మందులు వేసి చికిత్సలు చేశారు. రోజు మందులు వాడాలని చెప్పి ఇంటికి పంపించారు. ఇంటికి వెళ్లినా కూడా జ్వరం తగ్గక పోవడంతో ఈ నెలలో హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానలో చికిత్సలు చేయించగా టీబీ లేదని వైద్యులు నిర్ధారించారు. మందులు, మాత్రలు వేయకూడదని అవి కొనసాగిస్తే ప్రమాదం ఉంటుందని తెలిపారు. మళ్లీవికారాబాద్ మహవీర్ దవాఖానకు వచ్చి వైద్యులను నిలదీస్తే పూర్తిగా నయం చేస్తామని హామి ఇవ్వడంతో మరో సారి చికిత్సలు చేశారు. గత రెండు రోజులు చికిత్సలు చేస్తుండగా శరీరం పై ఉన్న చర్మం రాలిపోతుంది. ఇదేందని ప్రశ్నిస్తే శుక్రవారం వైద్యులు మరోసారి రక్త పరీక్షలు చేశారు. రక్తంకు సంబంధించిన సమస్యలు వచ్చాయని మళ్లీ హైదరాబాద్ తీసుకెళ్లాలని చెప్పారు. దీంతో రోగులు కుటుంబ సభ్యులు, బంధువులు వైద్యుల పై మండిపడ్డారు. నిర్లక్ష్యంగా వైద్యం చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేసేదేమి లేక మరో సారి హైదరాబాద్‌కు తరలించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మహవీర్ దవాఖాన వైద్యులుపై వైద్యారోగ్య శాఖ అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి

పరిగి, ఏప్రిల్ 11 : ఎస్ఏ 2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని పరిగి మండల విద్యాధికారి ఎం.గోపాల్ సూచించారు. శుక్రవారం పరిగి మండలం నజీరాబాద్‌తండా, రంగాపూర్ ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పరీక్ష జవాబుపత్రాలను ఎప్పటికపుడు మూల్యాంకనం చేసి ఆన్‌లైన్‌లో మూల్యాంకన ఫలితాలు నమోదు చేయాలన్నారు. తద్వారా ప్రొగ్రెస్ రిపోర్ట్స్ పరీక్షల తర్వాత విద్యార్థులకు ఇచ్చేందుకు వీలుంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆయన సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున విద్యార్థులకు మంచి చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలని ఉపాధ్యాయులకు చెప్పారు. విద్యార్థులకు అందిస్తున్నటు వంటి ఫజిల్ గేమ్స్ ద్వారా విద్యార్థులలో కొత్త నైపుణ్యాలను పెంపొందించడానికి తోడ్పడతాయని అన్నారు. ఈ సందర్భంగా నజీరాబాద్ పాఠశాల విద్యార్థులకు ఎమోజీ ఫజిల్ గేమ్ బాక్స్‌ను ఎంఈవో అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పౌండేషన్ మెంటర్ పి.కవిత, ఉపాధ్యాయులు గౌరీ, వీణ, తస్లీంలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బొంరాస్‌పేట,ఏప్రిల్ 11 : నేడు బొంరాస్‌పేట, కొత్తూర్,బురాన్‌పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలు అనుబంధ తండాలకు శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ నాగరాజు,ఏడీఈ అర్జున్ కుమార్ తెలిపారు.శనివారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సబ్‌స్టేషన్లలో అత్యవసర నిర్వహణ పనుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని వారు కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
పట్టా పాస్‌బుక్ పోయినది
★ పేరు: శ్రీమతి గొల్ల కవమ్మ, భర్త: కీ॥శే॥ బుచ్చయ్య H.No. 6-24, గ్రా: కంకల్, మం: పూడూరు, వికారాబాద్ జిల్లా, T.G., పట్టా పాస్‌బుక్ నెం. T07150280979, ఖాతా నెం. 2012, భూ సర్వే నెం. 386/AA/5, ఎ. 1-33 గుంటలు గల ఒరిజినల్స్ పూడూరు నుండి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తుండగా పడిపోయినవి. దొరికినవారు సంప్రదించండి: 8919050495.
NT-Vamshi
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిబా ఫూలే

జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన నాయకులు, అధికారులు, ప్రజాసంఘాల నేతలు

పరిగి: పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

వికారాబాద్‌లో రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్, వీడీడీఎఫ్ ప్రతినిధులు

న్యూస్‌నెట్‌వర్క్, వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 11 : సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్ర వారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పరిగిలోని ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి అని తెలిపారు. గొప్ప మానవతావాది అని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే అడుగుజాడల్లో నడుస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున గురుకులాలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేసినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలేకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేం దర్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వివిధ ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. వికారాబాద్‌లోని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ నివాసంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దేవదాస్, వికారాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ళ అశోక్, పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి గయాజ్, నాయకులు ఆర్ మల్లేశం, మోహన్, కేరెల్లి నరసింహ, వరుణ్ కిషోర్, సత్యనారాయణ పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వికాస్ జూనియర్ కళాశాలలో వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం(వీడీడీఎఫ్) అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యం లో పూలే జయంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ కమీషన్ మాజీ సభ్యులు ఎస్. శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బి. విజయ్ కుమార్, నాయకులు ఎన్.దేవ దాస్, కొత్తగడి రమేశ్, పెద్ది అంజి, తిరుపతి రెడ్డి, మారుతి, భూమెల్ల కృష్ణయ్య, శ్రీనివాస్, కేదార నాథ్, సుజిత్ మఠంల, రాజు, సిద్దిఖి తదితరులు పాల్గొన్నారు. సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావుపూలే అని ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ రవీంద మహరాజ్ తెలిపారు. వికారా బాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్లు వెంకటేశ్, మల్లికార్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కొడంగల్‌లో స్థానిక మహాత్మా జ్యోతీబా పూలే గురకుల పాఠశాల విద్యార్థులు, వీబీఆర్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్‌లో విద్యార్థులు, ఆర్ఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజుతో పాటు ప్రజా సంఘాల నాయకులు పూలే చిత్రపటానికి పూల మాలలు సమర్పించి నివాళి ఘటించారు. బొంరాస్‌పేట మండలం దుద్యాల ఉన్నత పాఠశాలలో పూలే చిత్రపటానికి విద్యాధికారి విజయరామరావు పూల మాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీవీవీ నాయకుడు రవీందర్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి జ్యోతిరావ్ పూలే ఎంతో కృషి చేశారని మాజీ ఎంపీపీ మల్లేశం, ఎ.వెంకటయ్య పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాంచంద్రి ఆధ్వర్యంలో విగ్రహ నిర్మాణానికి భూమి పూజచేసిన అనంతరం అంగడి చిట్టంపల్లి గ్రామాలో జ్యోతిరావ్‌పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహంకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు ఎల్.సత్యనారా యణ, శకిల్, నవీన్ కుమార్,ప్రవీన్, రహీస్ ఖాన్, శ్రీనివాస్,కె.రమేష్, అమార్ నాథ్, చెన్నయ్యగౌడ్, రాజేందర్‌గౌడ్, ఎం.మల్లేశం, కుమార్, కృష్ణ, చింతకింది రవి, రమేష్, రాములు, రాంచంద్రయ్య తదితరులు ఉన్నారు. నవాబుపేట మండల పరిధిలోని బస్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ నవాబుపేట మండల నాయకులు అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

కొడంగల్: పూలే చిత్రపటం ముందు నివాళి ఘటిస్తున్న ఎంజేపీ గురుకుల విద్యార్థులు

వికారాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు

కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

పూడూరు, ఏప్రిల్ 11: బీడు భూములుగా ఉన్న ప్రభుత్వ ఆసైన్డ్ భూములను మాజీ సర్పంచ్ శ్యామ్ రాత్రికి రాత్రే ట్రాక్టర్లతో దున్ని అక్రమంగా కబ్జాచేస్తున్నారని యువజన సంఘాల నాయకులు ఎం.బందయ్య, అంజయ్య, ఎం. రాజు ఆరోపించారు. పూడూరు మండలం మిట్టకంకల్ గ్రామ సమీపంలో గల ఆసైన్డ్ భూమి సర్వే నంబర్ 1లో సుమారుగా 10 ఎకరాల వరకు కబ్జా చేశారని ఆ భూమిని అధికారులు రక్షించాలని తెలిపారు. గతంలో ఈ భూములను పేదలకు పట్టాలు ఇచ్చి పోజిషన్ చూయించలేదని చెప్పారు. గ్రామంలో ఎంతో మంది భూమిలేని నిరుపేదలు ఉన్నారని వారికి చూయించకుండా అక్రమంగా మాజీ సర్పంచ్ కబ్జాచేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీవోకు, మండల తహసీల్దార్‌లకు ఫిర్యాదులు చేసినట్లు వారు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి సర్వే నంబర్ 1లో గల ప్రభుత్వ ఆసైన్డ్ భూములను కాపాడలని వారు కోరారు.

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

కులకచర్ల, ఏప్రిల్ 11: మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన వెన్నచేటి పంతులు నర్సింహులు అనారోగ్యంతో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పి అంత్యక్రియల నిమిత్తం రూ. పదివేలు సహాయం అందజేశారు. కార్యక్ర మంలో పరిగి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఆంజనే యులు, మాజీ సర్పంచ్ నర్సిం హుల